# ప్రభాత సూర్యుడు

తెలుగు దినపత్రిక

RANGAREDDY, EDITION : 01, VOLUME : 60, EDITOR:CHERUKU UPENDAR, DATE : SATURDAY 24 JUNE 2023 PAGES:4, RATE: Rs.5/-

రంగారెడ్డి సంపుటి : 01 సంచిక : 60, ఎడిటర్ : చెరుకు ఉపేందర్ తేదీ :శనివారం 24 జూన్ 2023 పేజీలు : 4 వెల : 5/-


## ప్రభుత్వ ఉద్యోగులకు, పెన్షనర్లకు అలవెన్స్ పెంపు

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం

హైదరాబాద్ - ప్రభాతసూర్యుడు



ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు తెలం గాణ ప్రభుత్వం మరో శుభ వార్త చెప్పింది. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల సంద ర్భంగా ప్రభుత్వం ఉద్యోగులు, పెన్షనర్లకు శుభవార్త చెప్పింది. ఉద్యోగులకు, పెన్ష నర్లకు ఇచ్చే అల వెన్స్‌ను పెంచుతూ ప్రభు త్వం నిర్ణయం తీసుకుంది. ప్రభుత్వం జీవో ప్రకారం ఉద్యోగులకు ట్రావెలింగ్ అండ్ కన్వీయన్స్, సెలవు రోజుల్లో ఉద్యో గులకు ఇళ్ల నిర్మాణానికి మిగతా 2లో...

## తెలంగాణ మాదే..

### - మరో 3 రాష్ట్రాల్లో బీజేపీ లేకుండా చేస్తాం - రాహుల్ గాంధీ

పాట్నా- ప్రభాత సూర్యుడు



పాట్నా వేదికగా బీహార్ సీఎం నితీష్ కుమార్ నేతృత్వంలో జరు గుతున్న విపక్షాల సమావేశానికి కాంగ్రెస్ తరుపున రాహుల్ గాంధీ, పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే హాజర య్యారు. పాట్నా చేరుకున్న వీరిద్దరు అక్కడి కాంగ్రెస్ శ్రేణుల్ని ఉద్దేశించి మాట్లా డారు. రానున్న ఎన్నికల్లో తెలంగాణలో విజయం సాధిస్తామని.. మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, రాజస్థాన్ రాష్ట్రాల్లో బీజేపీ కనిపించకుండా చేస్తామని రాహుల్ గాంధీ అన్నారు. పేదల పక్షాన కాంగ్రెస్ నిలబడుతోందని.. ఇద్దరుముగ్గురు కోసమే బీజేపీ పనిచేస్తుందని విమర్శించారు.విద్వేషాన్ని, హింసను వ్యాప్తి చేసి దేశాన్ని విచ్ఛిన్నం చేసేందుకు బీజేపీ కృషి చేస్తోంది. మేము ప్రేమను పంచడానికి మరియు ఏకం చేయడానికి కృషి చేస్తున్నాము. ప్రతిపక్షాలు ఈరోజు ఇక్కడికి వచ్చాయి, కలిసి బీజేపీని ఓడిస్తాం అని ఆయన అన్నారు. భారతదేశంలో భావజాల యుద్ధం మిగతా 2లో...

## ఎన్నికల మూడ్‌లో.. పార్టీలు

- బిఆర్ఎస్ పార్టీలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొంటున్న ముఖ్యమంత్రి కేసీఆర్
- జిల్లాల పర్యటనల్లో మంత్రులు కేటీరామారావు, హరీశ్ రావు
- కర్నాటక ఎన్నికల ఫలితాలిచ్చిన ఉత్సాహంతో దూకుడు పెంచిన కాంగ్రెస్ నేతలు
- రాష్ట్రంలో బీజేపీ నేతల్లో ఒక్కసారి స్తబ్దత

హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు

తెలంగాణలో ఎన్నికల మూడ్ వచ్చేసింది. ప్రధాన పార్టీలు గేర్లు మార్చి వేగం పెంచాయి. అధికార భారత రాష్ట్ర సమితి పార్టీ పరంగా పెద్దగా కార్యక్రమాలు నిర్వహించనప్పటికీ.. ప్రభుత్వం తరపున మాత్రం వారంలో మూడు, నాలుగు కార్యక్రమాలను నిర్వహిస్తూ గత తొమ్మిదేళ్ళ తమ పాలనలో ఏం చేశామో ప్రజలకు వివరించేందుకు ప్రయత్నిస్తున్నారు. కలెక్టరేట్ల కొత్త భవనాలు, హౌజింగ్ కాలనీల ప్రారంభోత్సవాలలో ముఖ్యమంత్రి కేసీఆర్ విరివిగా పాల్గొంటున్నారు. కేసీఆర్ కేబినెట్‌లో కీలక మంత్రులు కేటీరామారావు, హరీశ్ రావు సైతం జిల్లాల పర్యటనలను వేగవంతం చేశారు. తాజాగా హైదరాబాద్ నగర సిగలో మూడో ఆణిముత్యాన్ని చేర్చారు గులాబీ బాస్ కేసీఆర్. నగరం నడిబొడ్డు రూపురేఖలు మారుస్తూ ట్యాంక్ బండ్ సమీప ప్రాంతంలో నిర్మించిన కట్టడాలలో తొలుత భారీ అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. అదయ్యాక తమ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మించిన సచివాలయ నూతన భవనాన్ని ప్రారంభించారు. తాజాగా ట్యాంక్ బండ్ పక్కనే జలదృశ్యానికి సమీపంలో నిర్మించిన అమర వీరుల స్థూపాన్ని సీఎం ఆవిష్కరించారు. నభూతోనభవిష్యతిలా అమరజ్యోతి ప్రారంభోత్సవంలో డ్రోన్ షో నిర్వహించారు. చాలా రోజుల తర్వాత కేసీఆర్ తెలంగాణ ఉద్యమ అంశాలను ప్రస్తావించి, సభికుల్లో ఉద్వేగం రేకెత్తించారు. ఇకపై జిల్లాల పర్యటనలను మిగతా 2లో...

## డెంగ్యూలతో కలకలం

హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు




నైరుతి రుతుపవనాలు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా విస్తరిం చడానికి ముందే డెంగ్యూ జ్వరాలు ప్రబలుతున్నాయి. హైదరాబాద్ మహా నగరంతో పాటు రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో డెంగ్యూ కేసులు నమోదవుతున్నాయి. ఈ ఏడాది ఇప్పటివరకు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 200 కేసులు నమోదుకాగా.. వీటిలో అత్యధికంగా హైద రాబాద్ నగరంలోనే నమోదయ్యాయి. డెంగ్యూ కేసుల ప్రాథమిక దశ మొదలుకావడం హైదరాబాద్ నగర వాసులు వణికిస్తోంది. వర్షాల కారణంగా మరో మూడు మాసాలకు డెంగ్యూ కేసుల సంఖ్య క్రమంగా పెరిగే అవ కాశముందని వైద్య నిపుణులు అంచనా వేస్తున్నారు.గత ఏడాది (2022) తెలంగాణ రాష్ట్రంలో మొత్తం 8,756 డెంగ్యూ కేసులు నమోదయ్యాయి. ఈ సంవత్సరం కూడా అదే సంఖ్యలో డెంగ్యూ కేసులు నమోదుకావచ్చని వైద్య శాఖ అధికారులు అంచనా వేస్తున్నారు. ప్రస్తుతం నమోద వుతున్న డెంగ్యూ కేసుల్లో చాలా వరకు తేలికపాటి తీవ్రత కలిగినవిగా అధికారులు చెబుతున్నారు. హైదరాబాద్ లోని ఉస్మానియా జనరల్ ఆస్పత్రి, ఫీవర్ ఆస్పత్రిలో కొన్ని కేసులు నిర్ధారణకాగా.. ప్రాథమిక ఆరోగ్య కేంద్రా ల్లో కూడా కేసులు నమోదవుతున్నాయి. వర్షాలు మొదలు కావడంతో ముందు ముందు డెంగ్యూ కేసుల సంఖ్య హైదరాబాద్‌తో పాటు రాష్ట్ర వ్యాప్తంగా గణనీయంగా పెరిగే అవకాశముందని మిగతా 2లో...

## కాంగ్రెస్ గూటికి వైఎస్ షర్మిల....?

హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు



వైఎస్సార్‌టీపీ అధినేత వైఎస్ షర్మిల కాంగ్రెస్ లోకి వస్తారు..? వస్తు న్నారు..? వచ్చే శారు..? ఇలా రోజుకో న్యూస్ సోషల్ మీడి యాలో తెగ చక్కర్లు కొడుతోంది. వీటిని వైఎస్సార్‌టీపీ అధ్యక్షురాలు వైఎస్ కాంగ్రెస్ పార్టీ షర్మిల ఎప్పటికప్పుడు కొట్టి పడేస్తున్నా.. షర్మిల రీసెంట్ యాక్టివిటీస్ మాత్రం ఈ వాదనలకు మరింత బలం చేకూరుస్తున్నాయి. పాదయాత్రలో స్వల్ప అస్వస్థతకు గురైన సీఎల్పీ నేత భట్టి విక్రమార్కకు షర్మిల ఫోన్ చేశారు. ఆయ నను పరామర్శించారు. భట్టి ఆరోగ్య పరిస్థితులను తెలుసుకున్న షర్మిల ఆతర్వాత రాష్ట్ర రాజకీయ పరిస్థితులపై చర్చించినట్లు తెలుస్తోంది. అయితే గత నెల డీకే శివకుమార్‌తో భేటీ తర్వాత షర్మిల వైఖరి మారిందని రాజకీయ వర్గాలంటు న్నాయి. కర్నాటకలో కాంగ్రెస్ మిగతా 2లో...

## గ్రూప్-1పై అశ్రద్ధ ఎందుకు..

### - హైకోర్టు ప్రశ్న



హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు

గ్రూప్-1 ప్రిలిమ్స్ రద్దు చేయాలన్న పిటిషన్‌పై హైకోర్టులో విచారణ జరిగింది. అభ్యర్థుల బయోమెట్రిక్ సేకరించకపోవడం, ఓఎంఆర్ షీటుపై హాల్‌టికెట్, ఫొటో లేకపోవడం అనుమానాస్పదంగా ఉందని పిటిషనర్లు కోర్టు దృష్టికి తెచ్చారు. ఓఎంఆర్ షీటుపై హాల్‌టికెట్ నంబర్, ఫొటో ఎందుకు లేవని, అభ్యర్థుల బయోమెట్రిక్ ఎందుకు సేకరించలేదని టీఎస్‌పీఎస్సీని హైకోర్టు ప్రశ్నించింది. అక్టోబరులో చేసినవన్నీ రెండోసారి ఎందుకు చేయలేదు, పరీక్షల్లో అక్రమాల నిరోధించడంలో కీలకమైన అంశాలను మిగతా 2లో...

## విపక్షాల ఐక్యతతో ఒరిగేదేమీ లేదు : కేటీఆర్



న్యూఢిల్లీ - ప్రభాత సూర్యుడు

కేంద్రంలో ప్రతిపక్షాలు ఏకం కావడం ద్వారా దేశానికి ఒరిగేది ఏమీ ఉండదని మంత్రి కేటీఆర్ అన్నారు. పట్నాలో జరిగిన విపక్షాల భేటీపై ఆయన ఈ మేరకు స్పందించారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న కేటీఆర్ శుక్రవారం విలేకరులతో మాట్లాడారు. కాంగ్రెస్, బీజేపీ దొందూ దొందేనని, ఆ రెండు పార్టీలు ఒక్కటేనని వ్యాఖ్యానించారు. అధికారాలన్నీ ఢిల్లీలోనే కేంద్రీకృతం కావాలన్న ఆ రెండు పార్టీల భావనకు తాము పూర్తి వ్యతిరేమని కేటీఆర్ పేర్కొన్నారు. "మేం ప్రజలను ఏకం చేయడాన్ని నమ్ముతాం. రాజకీయ పార్టీలను ఏకం చేయడాన్ని కాదు. ఐక్యత అనేది ప్రజల్లో రావాలి కానీ ఒక ప్రభుత్వానికి వ్యతిరేకంగా పార్టీలు ఏకం కావడం సరికాదు" అన్నారు. "బీజేపీ అంటే ఇష్టం లేదు కాబట్టి కాంగ్రెస్ వైపు ఉండాలంటే ఎలా. దేశంలో వేలాది గ్రామాలకు విద్యుత్తు, నీళ్లు, రోడ్డు లేవు. ఈ పరిస్థితికి బీజేపీ, కాంగ్రెస్ బాధ్యత వహించాలి" అంటూ విమర్శించారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం సమాఖ్య స్ఫూర్తికి విరుద్ధంగా తీసుకొచ్చిన ఢిల్లీ సర్వీసుల ఆర్డినెన్సుకు వ్యతిరేకంగా పార్లమెంటులో ఓటు వేస్తామని కేటీఆర్ ఈ సందర్భంగా వెల్లడించారు. ఈ ఆర్డినెన్స్‌ను ఎందుకు మిగతా 2లో...

## మమతా, మల్లారెడ్డి కళాశాలలపై సోదాలు

### నగదు, కీలక పత్రాలు స్వాధీనం




హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు

తెలంగాణ రాష్ట్రంలోని మెడికల్ కాలేజీల్లో రెండు రోజుల పాటు నిర్వహించిన సోదాలపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరక్టరేట్ ప్రకటన విడుదల చేసింది. 12 వైద్య కళాశాలలు, సంబంధిత వ్యక్తుల కార్యాలయాల్లో.. 16చోట్ల ఈడీ అధికారుల తనిఖీలు చేశారని తెలిపింది. హైదరాబాద్, ఖమ్మం, కరీంనగర్, మహబూబ్ నగర్‌తో పాటు పలు చోట్లు తనిఖీలు జరిగాయి. పీజీ మెడికల్ సీట్లను బ్లాక్ చేసినట్లుగా ఫిర్యా దులు రావడంతో సోదాలు చేశామన్నారు. మనీ లాండరింగ్‌కు సంబధించి మిగతా 2లో...

## రేవంత్ రెడ్డివి మతిలేని మరగుజ్జు మాటలు

### - అమరుల త్యాగాలను స్మరించుకుంటే ఓర్వలేని కుంచితమనస్తత్వంతో ఉన్నడు - మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి ఫైర్

హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు



అమరజ్యోతి నిర్మాణంతో అవినీతి జరిగిందని మాట్లాడుతున్న తెలం గాణ కాంగ్రెస్ అధ్యక్షుడు రేవంత్ రెడ్డివి మతిలేని మరగుజ్జు మాటలని రాష్ట్ర రోడ్లు భవనాలు, శాసన సభ వ్యవ హారాల మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి తీవ్ర స్థాయిలో విరుచు కుపడ్డారు. అమరుల త్యాగాలను స్మరించుకుంటే ఓర్వలేని కుంచిత మనస్తత్వంతో ఉన్న డని ఆగ్రహం వ్యక్తం చేశారు. అమర జ్యోతి నిర్మాణం కేసిఆర్ ప్రభుత్వం ఎంతో గొప్పగా మనసు పెట్టి నిర్మిం చిందని, ఓట్ల రాజకీయాల కోసం కాదని స్పష్టం చేశారు. ఒక సారి రేవంత్ రెడ్డి 6అంతస్థుల అమర జ్యోతి సందర్శించి అక్కడ ఏర్పాట్లు చూస్తే నిర్మాణ గొప్పతనం మిగతా 2లో...

## కాంగ్రెస్ ఆధ్వర్యంలో దశాబ్ది దగా

హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు



దశాబ్ది ఉత్సవాల పేరుతో కేసీఆర్ పార్టీ ప్రచారం చేసుకుంటూ ప్రజాధనాన్ని దుర్విని యోగం చేస్తోందని ఆరోపిస్తున్న కాంగ్రెస్.. 'దశాబ్ది దగ' పేరుతో రాష్ట్ర వ్యాప్తంగా ధర్నాలు చేస్తోంది. పలు చోట్ల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు కేసీఆర్ దిష్టి బొమ్మలు దహనం చేస్తున్నారు. రోడ్లపై బైఠాయించి రాష్ట్ర ప్రభుత్వానికి, కేసీఆర్, బీఆర్ఎస్ పార్టీకి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ధర్నా చేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధిష్ఠానం పిలుపు మేరకు రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ శ్రేణులు ధర్నాలు చేస్తున్నాయి. టీపీసీసీ చీఫ్ మిగతా 2లో...

## సంపాదకీయం

# నిరుద్యోగానికి పరిష్కారం ఎప్పుడు

ప్రపంచంలో ఆర్థిక మాంద్యంలో ఉంది. ఉద్యోగ కల్పనలో ఇండియా, చైనా, కెనడా లాంటి దేశాలు తీవ్ర సమస్యలు ఎదుర్కొంటాయి. పాలక విధానాలు కార్పొరేట్ల కొమ్ము కాస్తున్నాయి. పేదల స్థితిని, నిరుద్యోగాన్ని, సామాన్యుల కొనుగోలు శక్తిని పట్టించుకోడం లేదు.. ఉపాధి, జీవితాలలో చైనా యువత నిరాశల్లో మునిగి ఉంది. పెరుగుతున్న నిరుద్యోగం, పరిశ్రమల మూసివేతలు, ఉద్యోగుల తొలగింపులతో, కరోనాతో దెబ్బతిన్న ఆర్థిక వ్యవస్థ అనిశ్చితతో సవాళ్లను ఎదుర్కొంటోంది, సతమ తమవుతోంది. 2022 సెప్టెంబర్‌లో టిక్ టాక్‌తో సంభవించిన నిశ్శబ్ద నిష్క్రమణలో ఈ మనస్తత్వ మూలాలు ఉన్నాయి. 16–20 ఏళ్ల యువత నిరుద్యోగం 20 శాతానికి పెరిగిందని, 2021లో ఇది 16.2% నగరాలలో ఈ వయసు ఉద్యోగులు 5.4 శాతమని, నగర వాసుల సగటు మాసిక ఆదాయం రూ.48 వేలని 2022 ఆగస్టు అధికారిక సర్వే తెలిపింది. ఫిబ్రవరి 2023లో 16– 24 ఏళ్ల నిరుద్యోగులు 18.1 శాతం. కొన్ని కంపెనీలు 996 శ్రమ సంస్కృతిని అమలు చేస్తున్నాయి. ఉద్యోగ వయో పరిమితిని 35 ఏళ్లు చేయాలని, పెరుగుతున్న వృద్ధ జనాభాకు అనుగుణంగా పదవీ విరమణ వయసును పెంచాలని చైనా నిర్ణయించింది. చైనా ప్రభుత్వం విధించిన నియామక వయో పరిమితితో చైనా ఉద్యోగ సంతలో 35 ఏళ్ల యువత సంక్షోభంలో పడింది. ఇబ్బందులను ఎదుర్కొంటోంది. అనేక సంస్థలు యువ ఉద్యోగులను ఇష్టపడతాయి. యువకుల తక్కువ ఆరోగ్య నిర్వహణ ఖర్చులు, అపరిమిత శక్తి సామర్థ్యాలను పరిగణనలోకి తీసుకొని కంపెనీలు వారిని ఉద్యోగాలలో నియమించుకోడం సమంజసమే. ఏది ఏమైనా ఈ వయో పరిమితి అనుభవ శ్రామిక శక్తి వృథాకు దారి తీస్తుంది. అసమతుల్య శ్రామిక నిర్మాణం ఏర్పడుతుంది. ప్రభుత్వాలు ఉద్యోగాలను కల్పించకపోతే? కుచించుకుపోతున్న శ్రామిక శక్తి, పెద్ద వయసు వ్యక్తులు శ్రామిక వ్యవస్థలో ఉన్న నేపథ్యం లో 35 ఏళ్ల ఉద్యోగ వయో పరిమితి, అధిక పదవీవిరమణ వయసు ఆశించిన, అవసరమయిన ప్రజాప్రయోజనాలను చేకూర్చవు. వాణిజ్య సంస్థల వయసు పక్షపాతం, పెద్ద వయసు ఉద్యోగ దరఖాస్తుదారుల తిరస్కరణలనువెంటనే తప్పనిసరిగా నిలిపివేయాలి. విమానయాన సేవకులు, నర్సులు, భవన నిర్మాణ కార్మికులు వంటి కొన్ని ఉద్యోగాలు మినహా, వయసు, అందం, ఆహార్యం, ఇతర అంశాలకు బదులుగా పని సామర్థ్యం, అర్హత, యోగ్యతల ఆధారంగా ఉద్యోగ దరఖాస్తుదారులను కంపెనీలు అంచనావేయాలి. 35 ఏళ్లు, అంతకంటే ఎక్కువ వయసున్న ఉద్యోగ అభ్యర్థులు ఎక్కువ అనుభవజ్ఞులు. పెద్ద వయసులో ఉద్యోగం కోసం లేదా ఉద్యోగం మారడానికి ప్రయత్నించడం వలన వృత్తి సవాళ్ళను దీటుగా ఎదుర్కొంటారు. యువ దరఖాస్తుదారులు చేయలేని విధంగా సంస్థల పోటీతత్వాన్ని నిర్మించి పెంపొందించడంలో వారు సాయపడగలరు. ఇది ప్రారంభ కార్మిక వ్యయం కంటే అనేక రెట్లు విలువైనది. దీర్ఘకాల అభివృద్ధి దృష్ట్యా నిర్దేశించిన సున్నితమయిన గుడ్డి పరిమితులను తొలగించడం ద్వారా కంపెనీలు ప్రయోజనం పొందగలవు. అంతేకాక కార్యాలయంలో వయసు ఆధార వివక్షను నిషేధించడానికి శాసనపరమైన చర్యలను ప్రవేశపెట్టాలి. ప్రస్తుతం చైనా కార్మిక చట్టంలో అలాంటి నిబంధన లేకపోవడం వల్ల పెద్ద వయసు కార్మికుల పట్ల కంపెనీల పక్షపాతం ఏర్పడింది. వారి ప్రయోజనాలను మరింత మెరుగ్గా పరిరక్షించేందుకు చట్టాలు, నియమాలను మెరుగుపర్చాలి. ప్రజలకు కూడా వయసు సంక్షోభం గురించి స్పష్టమైన అవగాహన ఉండాలి. ఉద్యోగ సంతల అవసరాలకు అనుగుణంగా వారు తమ నైపుణ్యాలను మెరుగు పరుచుకోవాలి. ఇవి వాస్తవాలు మాత్రమే కాదు, కష్టమయిన పోరాటాలు కూడా. వయసు పట్ల పక్షపాతాన్ని వదిలించుకోడం యజమానులకు, ఉద్యోగులకు మాత్రమే కాక, వృద్ధాప్య వ్యతిరేక పోరాటంలో, ఆధునీకరణ మార్గంలో దేశానికి కూడా ప్రయోజనం చేకూరుస్తుంది. ఈ పరిష్కారాలను వెంటనే ఆచరణలో పెట్టాలి. 1928 –39ల మధ్య ప్రపంచం తీవ్ర ఆర్థిక మాంద్యంలో చిక్కుకుంది. అమెరికా, ఇంగ్లండ్ లాంటి పెట్టుబడిదారీ దేశాలు అపాయంలో పడ్డాయి. పెట్టుబడిదారీ విధానాన్ని బతికించడానికి ఇంగ్లండ్ పెట్టుబడిదారీ ఆర్థికవేత్త జాన్ మేనార్డ్ కీన్స్ అనేక సంక్షేమ పథకాలను సూచించారు. వాటిని అమెరికా అధ్యక్షుడు రూజ్‌వెల్ట్ డీల్ (కొత్త ఒప్పందం) పేరుతో అనేక రూపాల్లో ధారావాహికంగా అమలు చేశారు. ఈ పథకాలు ప్రజల అభిమానాన్ని చూరగొన్నాయి. మన దేశంతో సహా అనేక పెట్టుబడిదారీ దేశాలు ఆ పథకాలను అమలు చేశాయి, చేస్తూనే ఉన్నాయి. కొన్ని రాష్ట్రాలూ అదే బాటలో పయనిస్తున్నాయి. అయితే అవి అభివృద్ధికి దారితీయని, కార్పొరేట్ సంస్థలకు ప్రయోజనం చేకూర్చే పథకాలు. కమ్యూనిజాన్ని సడలించి చైనా నమూనా సోషలిజాన్ని పాటిస్తున్న చైనా ఇప్పుడు ఈ పథకాలను అమలు చేయడం లేదు. పెరిగిన కళాశాల విద్యతో ఉద్యోగార్థులు పెరిగారని అందుకే నిరుద్యోగం పెరిగిందని చైనా సమర్థించుకుంటోంది.

ఈ పరిస్థితులు నేడు అన్ని దేశాలకూ వర్తిస్తాయి. వలస వస్తున్న విద్యార్థులతో, చదువరులతో ఉద్యోగాలు చేయించుకుంటూ, దేశ ఉత్పత్తిని పెంచుకుంటూ అదే పరిస్థితిని రాజకీయ సామాజిక సమస్యలకు దారి తీయని విధంగా అమెరికా తన అభివృద్ధికి వాడుకుంటోంది. సామ్రాజ్యవాద వ్యతిరేక శిబిరంలో ప్రధాన ప్రత్యామ్నాయ పాత్ర పోషించ గల చైనా అమెరికా శిబిరానికి విమర్శల అస్త్రాలను అందించరాదు. స్వదేశీ సమస్యల పరిష్కారంలోనూ ఆదర్శంగా నిలవాలి.

# ‘మా ఇద్దరికీ ఆల్కహాల్ అలవాటు లేదు

**న్యూయార్క్ – ప్రభాత సూర్యుడు**

అమెరికా పర్యటనలో ఉన్న ప్రధాని నరేంద్ర మోదీ వైట్‌హౌజ్‌లో ఏర్పాటు చేసిన స్పెషల్ డిన్నర్‌లో పాల్గొన్నారు. అమెరికా అధ్యక్షుడు జో బైడెన్‌తో కలిసి డిన్నర్ చేశారు. అమెరికా ఫస్ట్ లేడీ జిల్ బైడెన్ కూడా మోదీకి ఆతిథ్యం ఇచ్చారు. దాదాపు 400 మంది అతిథులు ఈ విందులో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బైడెన్, మోదీ చాలా జోవియల్‌గా కనిపించారు. ఈ క్రమంలోనే బైడెన్ మోదీపై ఓ జోక్ వేశారు. ఇది విని ప్రధాని మోదీ పగలబడి నవ్వారు. ఆల్కహాల్ తీసుకోకుండానే మోదీ డిన్నర్ ముగించేశారంటూ బైడెన్ అన్న మాటకు మోదీ గట్టిగా నవ్వారు. అంతే కాదు. తమ ఇద్దరికీ ఈ అలవాటు లేదని చెప్పారు. “మా తాతయ్య నాకో సలహా ఇచ్చాడు. నీ గ్లాస్‌లో వైన్ కాకుండా మరే డ్రింక్ ఉన్నా దాన్ని ఎడమ చేతితో పట్టుకోవాలని తాగాలని చెప్పాడు. నేనేమీ జోక్ చేయడం లేదు. నిజమే చెబుతున్నా. మరో మంచి విషయం ఏంటంటే..మా ఇద్దరికీ ఆల్కహాల్ తీసుకునే అలవాటు లేదు”

ఈ కామెంట్స్ చేసిన వెంటనే మోదీ నవ్వారు. ఆ తరవాత పక్కనే ఉన్న ట్రాన్స్‌లేటర్ బైడెన్ కామెంట్స్‌ని హిందీలో అనువదించి చెప్పారు. ఇది విన్నాక ఒక్కసారిగా హాల్‌లో ఉన్న వారంతా నవ్వడం మొదలు పెట్టారు. మోదీ కూడా




పదేపదే గుర్తు చేసుకుని నవ్వుకున్నారు. ఆ తరవాత బైడెన్ తన ప్రసంగాన్ని కొనసాగించారు. భవిష్యత్‌లో భారత్, అమెరికా మధ్య ద్వైపాక్షిక సంబంధాలు మరింత బలోపేతం అవుతాయని వెల్లడించారు. రెండు పవర్‌ఫుల్ దేశాలకు ఛీర్స్ అంటూ తన ప్రసంగాన్ని ముగించారు. ప్రధాని మోదీ కోసం ఏర్పాటు చేసిన విందులో ఎన్నో స్పెషల్ అరేంజ్‌మెంట్స్ చేశారు. మోదీకి అందించనున్న ఫుడ్ ఐటమ్స్ ఏంటో పెద్ద లిస్ట్ కూడా ప్రకటించింది వైట్‌హౌజ్. ప్రతి టేబుల్‌ని భారత త్రివర్ణ పతాకం రంగులో డెకరేట్ చేశారు. మోదీ వెజిటేరియన్ అవడం వల్ల మరింత స్పెషల్ ఐటమ్స్ వండించారు. మిల్లెట్ కేక్, వాటర్‌మెలన్, అవకాడో సాస్, స్ట్రాబెర్రీ కేక్ ఇలా రకరకాల వంటకాలు వడ్డించారు. అగ్రరాజ్యం అమెరికాలో కాంగ్రెస్ ఉభయసభలను ఉద్దేశించి ప్రధానమంత్రి మోదీ చేసిన ప్రసంగం అందర్నీ మంత్రముగ్ధులను చేసింది. ప్రపంచం ఎదుర్కొంటున్న సమస్యలు ప్రస్తావిస్తూనే వాటికి పరిష్కారాలను కూడా చెప్పారు మోదీ. అదే టైంలో అమెరికా, భారత్ మధ్య ఉన్న బంధాన్ని ప్రస్తావించారు. ఈ జోడీ ప్రపంచానికి ఎలా సహాయపడగలదో వివరించారు. అమెరికా కాంగ్రెస్‌లో ఉభయ సభలను ఉద్దేశించి మోదీ చేసిన ప్రసంగం సుమారు గంటపాటు సాగింది. 2016లో చేసిన ప్రసంగం కంటే ఇది చాలా ఎక్కువ. అప్పట్లో 45 నిమిషాలు మాత్రమే మాట్లాడారు మోదీ. ప్రపంచం ఎదుర్కొంటున్న చాలా అంశాలను తన స్పీచ్‌లో ప్రధాని ప్రస్తావించారు. చాలా సార్లు మోదీ ప్రసంగానికి అమెరికా ఉపాధ్యక్షురాలు కమల్ హారిస్ సహా కాంగ్రెస్ సభ్యులు లేచి నిలబడి చప్పట్లతో ప్రశంసించారు.

### ఎజెన్సీ ప్రాంతాల జాతులకు

# ప్రత్యేక ప్రయోజనాలకై సిఫారసు చేయండి

## రాష్ట్ర బీసీ కమిషన్ తో భేటీ అయిన సినీ నటుడు సుమన్ నేతృత్వంలోని ప్రతినిధి బృందం

**హైదరాబాద్ – ప్రభాత సూర్యుడు :** రాష్ట్రంలోని ఏజెన్సీ ప్రాంతాలలో నివాసముంటున్న బీసీ వర్గాల లోని సంచార, అర్థ సంచార, విముక్త కులాలు, జాతుల ప్రజలను ప్రత్యేకంగా గుర్తించి వారి జీవన ప్రమాణాల మెరుగుదలకు నిర్మాణాత్మకంగా, నిర్దిష్టంగా సూచనలను ప్రభుత్వానికి ఇవ్వాలని సినీ నటుడు సుమన్ ఆధ్వర్యంలోని ప్రతినిధి బృందం రాష్ట్ర బీసీ కమిషన్ తో భేటీ అయి కోరింది. ఈ నేపథ్యంగా, ఈ ప్రతినిధి బృందం కమిషన్ ఛైర్మన్ డాక్టర్ వకుళాభరణం కృష్ణ మోహన్ రావు, సభ్యులు, సి. హెచ్. ఉపేంద్ర, కె. కిశోర్ గౌడ్ లతో ప్రత్యేకంగా సమావేశమై పలు అంశాలను కమిషన్ దృష్టికి తెచ్చారు. ఈ భేటీ శుక్రవారం నాడు నగరం లోని ఖైరతాబాద్ లో గల తెలంగాణ రాష్ట్ర బీసీ కమిషన్ ఛైర్మన్ డాక్టర్ వకుళాభరణం ఛాంబర్స్ లో జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్రం లో అమలు జరుగుతున్న సంక్షేమ కార్యక్రమాలు బీసీ వర్గాలకు ఎంతగానో చేయూతను అందిస్తున్నాయని సుమన్ కితాబు ఇచ్చారు. కాగా ఏజెన్సీ ప్రాంతాలలో నివసిస్తున్న విముక్త, సంచార, అర్ధ సంచార కులాలు, జాతుల ప్రజలకు చైతన్య రహితం కారణంగా వాటిని పూర్తి స్థాయిలో అందుకోలేక పోతున్నారని కమిషన్ కు వివరించారు. ఇలాంటి జాతులు, కులాల ప్రజల వాస్తవ జీవన స్థితి గతులను సమగ్రంగా అధ్యయనం చేయాలని కోరారు. కొన్ని ప్రాంతాలలో వోటర్ కార్డు, ఆధార్ కార్డు లాంటి ప్రయోజనాలను కూడా స్థిర నివాసులుగా లేని కారణంగా పొందలేక పోతున్నారని కమిషన్ కు తెలిపారు. ప్రధానంగా రాష్ట్ర బీసీ జాబితాలోని ం–గ్రూప్ లో గల సంచార, విముక్త కులాల నిమిత్తం ప్రత్యేక అధ్యయనం నిర్వహించి, వారి జీవితాలలో ప్రభుత్వం వెలుగులు నింపే దిశగా రాష్ట్ర బీసీ కమిషన్ సిఫారసులు ఉండాలని ఆయన కోరారు. ఈ భేటీ సుమారు ఒక గంట పాటు కొనసాగింది. సుదీర్ఘంగా వివిధ కులాల సమాచారాన్ని ఉటంకిస్తూ చర్చించారు. ఆ యనతో పాటు వివిధ కుల సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.



# మాకు ఆఫీసర్ కావాలి

**హైదరాబాద్ – ప్రభాత సూర్యుడు :** 1..4..3. తెలంగాణ పోలీస్ డిపార్ట్‌మెంట్‌లో ఇప్పుడిదో ఇంట్రెస్టింగ్ నెంబర్. ప్రభుత్వం తీసుకున్న ఓ నిర్ణయంతో 143 పోలీస్ స్టేషన్‌లకు సంబంధించి ఆ ఆసక్తిరకమైన అంశం ఒకటి బయటకు వచ్చింది. పోలీస్ కమిషనరేట్లకు, ఎస్పీ కార్యాలయాలకు సిఫార్సు లేఖలు పోటెత్తుతున్నాయి. సీఐల బదిలీలు, నియామకాల కోసం లేఖలు పంపుతున్నారు ప్రజాప్రతినిధులు. పనితీరు బాగున్న వ్యక్తి, మాకు కావాలంటూ లేఖల్లో పేర్కొంటున్నారు. ఉదయమే పలువురు ప్రజాప్రతినిధుల ఇళ్లకు క్యూ కట్టారు సీఐ స్థాయి పోలీసులు. సిఫార్సు లేఖలతో అక్కడి నుంచి కమిషనరేట్లు, ఎస్పీ ఆఫీస్‌లకు పరుగులు తీస్తున్నారు. తెలంగాణలో మొత్తం 6వందల పోలీస్ స్టేషన్లు ఉన్నాయి. వాటిల్లో 143చోట్ల పనిచేస్తున్న సీఐలను డీఎస్పీలుగా ప్రమోట్ చేస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. 1996, 98 బ్యాచ్‌లకు చెందిన ఈ సీఐలంతా డీఎస్పీలుగా వెళ్లిపోతే ఆ 143చోట్ల సీఐల పోస్ట్‌లు ఖాళీ అవుతాయి. రాత్రి ఇచ్చిన ప్రమోషన్లతో ఖాళీ అయిన 143చోట్ల పోస్టింగ్‌ల కోసం, ఉదయానికల్లా కొందరు పోలీసులు ప్రజాప్రతినిధుల ఇళ్ల ముందు ప్రత్యక్షమయ్యారు. కావాల్సిన ఏరియాలు చెప్పి అక్కడికి బదిలీ చేసేలా సిఫార్సు లేఖలు అడుగుతున్నారు. ఇప్పటికే చాలామంది లేఖలు తీసుకుని ఆయా కమిషనరేట్లు, ఎస్పీ కార్యాలయాలకు కూడా పోటెత్తారుఎమ్మెల్యేలు అందరి నుంచీ దాదాపు ఒకే తరహా ఫార్మాట్‌లో సిఫార్సు లేఖలు అందుతున్నాయి. అందులో ఏముందంటే.. ఈ అధికారి నాకు బాగా తెలుసు. మంచి పనితీరు ఉన్న వ్యక్తి. అతని సేవలు మా నియోజకవర్గానికి కావాలి. కాబట్టి మా కోసం అతన్ని మా ఏరియాలో పోస్టింగ్ ఇవ్వండి అన్నది ఆ లేఖలో సారాంశం

# మోడీకి 15 సార్లు జయధ్వనాలు

**న్యూఢిల్లీ – ప్రభాత సూర్యుడు :**

అమెరికన్ కాంగ్రెస్ కాన్సులేట్‌లో ప్రధాని నరేంద్ర మోదీకి ఘన స్వాగతం లభించింది. మరోసారి అమెరికన్ కాంగ్రెస్ కాన్సులేట్‌ను ఉద్దేశించి ప్రసంగించే అవకాశం రావడం.. భారతీయులకు దక్కిన గొప్ప గౌరవంగా భావిస్తున్నట్లు పేర్కొన్నారు ప్రధాని మోదీ. భిన్నత్వంలో ఏకత్వానికి భారత్–అమెరికా దేశాలు ప్రతీక అన్నారు. అమెరికాలో 40 లక్షల మంది ఎన్ఆర్ఐలు ఉన్నారన్న ఆయన.. ప్రవాస భారతీ యులను చూసి గర్వంగా ఉందన్నారు. ప్రపంచశాంతి కోసం భారత్–అమెరికా దేశాలు కృషి చేస్తున్నట్టు తెలిపారు ప్రధాని మోదీ. భారత్ అభివృద్ధి ప్రపంచ అభివృద్ధి అన్నారు పీఎం. మోదీ తనకు మంచి మిత్రుడని అన్నారు బైడెన్. భారత్–అమెరికా మైత్రీబంధం 21వ శతాబ్దానికి చాలా ముఖ్యమన్నారు. భారత్ ? అమెరికా మధ్య కుదిరిన ఒప్పందాలు ప్రపం చానికి కూడా చాలా కీలకం అన్నారు బైడెన్. ఇవి తరతరాల పాటు నిలిచి ఉంటా యన్నారాయన. ఇక ఈ వైట్‌హౌస్ విందుకు మైక్రోసాఫ్ట్ సీఈవో సుందర్ పిచాయ్, గూగుల్ సీఈవో సత్య నాదేళ్ల, ంటనీఎవ'బ సీఈవో శాంతను నారాయణ హాజరైయ్యారు..

# బెంగళూరుకు
# టీ కాంగ్రెస్ రాజకీయం

**బెంగళూరు – ప్రభాత సూర్యుడు :**



కర్ణాటకలో విజయం తర్వాత తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారం దిశగా అడుగులు వేస్తోంది. ఈ క్రమంలో టీ కాంగ్రెస్ రాజకీయం బెంగళూరుకు మళ్ళింది. గత కొంత కాలంగా పార్టీలో సైలెంట్‌గా ఉన్న స్టార్ క్యాంపెయినర్ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి కూడా పార్టీలో యాక్టివ్ అయ్యారు. టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డితో పాటు పలువురు నేతలను వ్యక్తిగతంగా వారి ఇంటికి వెళ్లి కాంగ్రెస్‌లో చేరాలని ఆహ్వానించారు. ఇటీవల బెంగళూరు వెళ్లిన కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి కర్ణాటక డిప్యూటీ సీఎం డీకే శివకుమార్‌ను కలిశారు. కాంగ్రెస్ పార్టీలో ట్రబుల్ షూటర్ గా పేరున్న డీకే శివకుమార్ కర్ణాటకలో ఆ పార్టీని అధికారంలోకి తీసుకురావడంలో కీలక పాత్ర పోషించిన సంగతి తెలిసిందే. తెలంగాణలో పార్టీ గెలుపు కోసం ఆయన సేవలను కొంతైనా ఉపయోగిం చుకోవాలని కాంగ్రెస్ అధిష్టానం భావిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో బెంగళూరు వెళ్లిన కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి రాష్ట్రంలో జరుగుతున్న పరిణామాలపై డీకే శివకుమార్‌తో చర్చించినట్లు తెలుస్తోంది. కోమటిరెడ్డి ఇటీవల ఢిల్లీలో కాంగ్రెస్ అధ్యక్షురాలు ప్రియాంక గాంధీని కలిసి పలు అంశాలపై చర్చించారు. ఆ తర్వాత పార్టీల్లో పూర్తిగా యాక్టివ్‌గా ఉన్న కోమటిరెడ్డి ప్రియాంక సూచన మేరకు డీకే శివకుమార్‌ను కలిశారు. ఈ సమావేశంలో వైఎస్ షర్మిల పార్టీని కాంగ్రెస్‌లో విలీనం చేయడంపైనే ప్రధాన చర్చ జరిగినట్లు తెలుస్తోంది. డీకే శివకుమార్ కుటుంబంతో షర్మిల కుటుంబానికి సన్నిహిత సంబంధాలు ఉన్నాయి. షర్మిల వైఎస్సార్‌టీపీని కాంగ్రెస్‌లో విలీనం చేసేందుకు తెరవెనుక ప్రయత్నాలు జరుగుతున్న సంగతి తెలిసిందే. ఇదే విషయమై కోమటిరెడ్డి శివకుమార్‌తో చర్చించినట్లు తెలుస్తోంది. ఈ సందర్భంగా కోమటిరెడ్డి శర్మను కాంగ్రెస్‌లోకి తీసుకుంటారనే ప్రచారం కూడా సాగుతోంది. అదే సమయంలో కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సోదరుడు, బీజేపీ నేత కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కూడా కాంగ్రెస్ వైపు మొగ్గు చూపుతున్న సంగతి తెలిసిందే. ఈ అంశాలపై డీకే శివకుమార్‌తో కోమటిరెడ్డి చర్చిస్తారని తెలుస్తోంది. తెలంగాణలో కేసీఆర్ కు వ్యతిరేకంగా రాజకీయ పునరేకీకరణ జరగాలని టీ కాంగ్రెస్ నేతలు చెబుతున్న సంగతి తెలిసిందే. కాంగ్రెస్‌ను వీడిన నేతలను మళ్లీ పార్టీలో చేర్చుకోవాలని పిలుపునిచ్చారు.

# ప్రభుత్వం కేర్ సెంటర్లు ఏర్పాటు చేయాలి

**- సీనియర్ సిటీజన్స్ జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్**



కోరుట్ల - ప్రభాత సూర్యుడు : సీనియర్ సిటీజన్స్(వయో వృద్ధుల) కోసం ప్రభుత్వం డే కేర్ సెంటర్లు ఏర్పాటు చేయాలని తెలంగాణ ఆల్ సీనియర్ సిటీజన్స్ అస్సోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి,జగిత్యాల జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ కోరారు.శుక్రవారం కోరుట్ల పట్టణంలోని ఆ సంఘ కార్యాలయంలో ప్రపంచ వయోధికుల వేధింపుల నివారణ వారోత్సవాల సందర్భంగా వయోధికుల రక్షణ,పోషణ సంక్షేమ చట్టం-అవగాహన అనే అంశంపై సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా హరి ఆశోక్ కుమార్ ముఖ్య అతిథిగా,ప్రధాన వక్తగా హాజరయ్యారు.చట్టం లోని సెక్షన్ 21 ప్రకారం వయోధికుల ప్రాణాలకు ,ఆస్తులకు పోలీసు శాఖ సంపూర్ణ రక్షణ కల్పించాలని, అందులో భాగంగా ప్రతి పోలీసు స్టేషన్ లో సీనియర్ సిటీజన్స్ ప్రతినిధులు,స్టేషన్ అధికారితో కూడిన వాలంటరీ కమిటీ ఏర్పాటు చేయాలన్నారు. వయోధికులకు నలుగురితో ముచ్చటించే అవకాశం కల్పించడానికి ప్రభుత్వం కేర్ సెంటర్లు ఏర్పాటు చేయాలని,చివరి మజిలీలో అవస్థలు, అనారోగ్యంతో ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నిరాదరణకు గురైన వయోధికులైన తల్లిదండ్రులు సంబంధించిన రెవెన్యూ డివిజన్ అధికారికి ఫిర్యాదు చేస్తే వారి సమస్య పరిష్కారం అవుతుందన్నారు.ఆర్డీవో తీర్పును పాటించక పోతే 3 నుంచి 6 నెలల జైలు శిక్ష విధించే వీలుందన్నారు.జగిత్యాల జిల్లా కేంద్రంలో తమ అస్సోసియేషన్ వినతి మేరకు రాష్ట్ర సంక్షేమ మంత్రి కొప్పుల ఈశ్వర్ డే కేర్ సెంటర్ ఏర్పాటుకు రాష్ట్ర సంక్షేమ శాఖ డైరెక్టర్ కు ఆదేశాలు జారీచేశారని,త్వరలో ఏర్పాటు అయ్యే అవకాశం ఉందన్నారు.జిల్లా కలెక్టర్ యాస్మిన్ భాష ఆధ్వర్యంలో జిల్లాలో వయోధికుల రక్షణ చట్టం అమలుకు ఆర్డీవోలు టి.వినోద్ కుమార్, ఆర్.డి.మాధురి లు పకడ్బందీగా అమలు చేస్తున్నారని పేర్కొన్నారు. జిల్లాలో వయోధికులకు తమ అస్సోసియేషన్ అండగా ఉంటుందని, కోరుట్ల డివిజన్‌లో తమ అస్సోసియేషన్ అధ్యక్షుడు పబ్బా శివానందం,కార్యదర్శి గంటేడి రాజ్ మోహన్,మెట్ పల్లి డివిజన్ లో అధ్యక్షుడు ఒజ్జెల బుచ్చిరెడ్డి,కార్యదర్శి సౌడాల కమలాకర్ లను సంప్రదించాలని సూచించారు.కోరుట్ల నియోజకవర్గంలో వయోధికులకు ఆసరా కోసం రాష్ట్రంలోని అత్యధిక పెన్షన్లు మంజూరు చేయించిన ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావుకు తమ అస్సోసియేషన్ తరపున కృతజ్ఞతలు తెలిపారు.ఈ సదస్సులో జిల్లా ఉపాధ్యక్షుడు పి.సి.హన్మంత్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం,కోరుట్ల డివిజన్ అధ్యక్షుడు పబ్బా శివానందం,కార్యదర్శి గంటేడి రాజ్ మోహన్, కోశాధికారి ఎన్.లక్ష్మి నారాయణ, ఉపాధ్యక్షుడు ఎం.డి.సైఫోద్దిన్, మెట్ పల్లి డివిజన్ అధ్యక్షుడు ఒజ్జెల బుచ్చిరెడ్డి, కార్యదర్శి సౌదాల కమలాకర్, వెంకటేశ్వరరావు, సాజిద్ అలీ, గంగారాం, మండలాల, గ్రామాల ప్రతినిధులు పాల్గొన్నారు.

ప్లాస్టిక్ దుకాణాల్లో

## మున్సిపల్ అధికారులు దాడులు



కోరుట్ల - ప్రభాతసూర్యుడు : పర్యావరణ పరిరక్షణ కోసం ప్లాస్టిక్ బ్యాగుల వాడకంపై ప్రభుత్వం నిషేధించినప్పటికీ పట్టణంలోని పలు దుకాణంలో విక్రయాలు యథేచ్ఛగా కొనసాగుతున్నాయి. ఈ నైపథ్యంలో మున్సిపల్ కమిషనర్ ఆదేశాల మేరకు శుక్రవారం పట్టణంలోని కిరాణా దుకాణాలు, ప్లాస్టిక్ ఏజెన్సీలు, ఇతర షాపులను మున్సిపల్ అధికారులు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారి వద్దనుండి ప్లాస్టిక్ ను స్వాదీనం చేసుకొని జరిమానాలు విధించారు.. అలాగే రోడ్లపై చెత్త వేసిన దుకాణ యజమానులకు కూడా జరిమానాలు విధించారు. వారికి బట్ట సంచుల వాడకంపై అవగాహన కల్పించారు. దుకాణ యజమానులందరూ తప్పకుండా తమ దుకాణం ముందు చెత్త డబ్బా ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్ గజానంద్,హెల్త్ అసిస్టెంట్ ప్రవీణ్ కుమార్ , జూనియర్ అసిస్టెంట్ ఆకు అంజయ్య, మున్సిపల్ సిబ్బందిపాల్గొన్నారు.

## బీజేపీ వైపు కేసీఆర్ అడుగులు

**మానిక్ రావు టాక్రే**

హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు : తెలంగాణ ప్రజల్లో కాంగ్రెస్ పై విశ్వాసం పెరుగుతుంది. పాట్నాలో విపక్షాల మీటింగ్ జరుగుతుంది. మరో వైపు ఢిల్లీలో బి.ఆర్ ఎస్ నేతలు బీజేపీ తో మంతనాలు జరుపుతున్నారు. ప్రతి పక్షాల సమావేశంలో రోజే బీజేపీ మంత్రులను కేటీఆర్ ను కలవడంలో ఆంతర్యం ఏమిటని తెలంగాణ కాంగ్రెస్ ఇంచార్జ్ మానిక్ రావు ఠాక్రే ప్రశ్నించారు. బిజెపితో టీఆర్ఎస్ పొత్తు పెట్టుకునేందుకు సిద్ధమవుతుంది. అందుకే బిఆర్ఎస్ నేతలు బిజెపి నాయకులతో భేటీ అవ్వుతున్నారు. కవితకు ఈడి నోటీసులు ఇచ్చింది. అరెస్ట్ చెయ్యడం లేదనిఅన్నారు. కేసీఆర్ అడుగులు బిజెపి వైపు పడుతున్నాయి. బీజేపీ ,బి ఆర్ ఎస్ నేతలు చాలా మంది టచ్ లో ఉన్నారరు. త్వరలో కాంగ్రెస్ లో చాలా చేరికలు ఉంటాయని అయన వెల్లడించారు.

## వెనుకబడిన వర్గాలను చిన్న చూపు చూస్తున్న ప్రభుత్వాలు



నల్లగొండ- ప్రభాత సూర్యుడు : బీ.సీ.లు, మైనారిటీలు, రాజ కీయంగా, సామాజికంగా, వెనుక బడిన వర్గాలకు ప్రభు త్వాలు చిన్న చూపు చూస్తున్నాయని బీ.సీ. సంక్షేమ సంఘం నల్లగొండ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.ఏ. ఖదీర్ అన్నారు. కేంద్ర ప్రభుత్వం చట్ట సభలోబీ.సీ.లకు, మైనార్టీలకు ప్రాధాన్యతను కల్పించారు. రాష్ట్ర జాబితాలో ఉన్నటువంటి కులాల పేర్లను కాకుండా కేంద్ర జాబితాలో లేనిపేర్లను ఓ.బీ.సీ. జాబితాలో కలపాలన్నారు. బీ.సీ. లకు మైనా రిటీలకు, సంక్షేమ పథకాలపై ప్రభు త్వాలు పెద్దపీట వేయాలన్నారు. బీ.సీ. కులాల్లో ఉన్న టువంటి దూదేకుల కులాన్ని బి.సి. ఈ. జాబితాలో చేర్పిం చాల న్నారు. దూదేకుల కులంలో ఆర్థికంగా సామాజికంగా, రాజకీయ రంగంలో వెనుకబడి ఉన్నారు. అంతే కాకుండా ప్రైవేట్ పాఠశాలల్లో చదువుకు న్నటువంటి విద్యార్థులకు అధిక ఫీజులు వసూలు చేస్తున్న ప్రైవేటు యాజమాన్యం పై జిల్లా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి ప్రై వేటు పాఠశాలలో అర్హులైన ఉపాధ్యాయులచే విద్య బోధన చేయించి విద్య యొక్క ప్రావీణ్యతను పెంచాలని ప్రైవేటు పాఠశాల యాజ మాన్యాన్ని కోరారు. బీ.సీ. కులాలకు రూ.లక్ష కులవృత్తుల సహాయం తేదీని పొడిగించా లని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ కు విజ్ఞప్తి చేసారు.

## నాచారంలో యువతి సెల్ఫీ సూసైడ్

మేడ్చల్ - ప్రభాత సూర్యుడు :

రాచకొండ పరిధిలోని నాచారం లో ఒక యువతి సెల్ఫీ ఆత్మహత్య చేసుకుంది. భర్త హేమంత్ వేదింపులు తాళలేక సనా లైవ్ లో ఫ్యాన్ కు ఉరి వేసుకుంది. భర్త ఆమెను దాదాపు ఐదు నెలల నుండి వేధిస్తున్నట్లు సమాచారం. రాజస్థాన్ లో ఇద్దరు ఉద్యోగం చేస్తున్న క్రమంలో గొడవలు వచ్చాయి. ప్రస్తుతం నాచారం లోసన ఉంటోంది. సూసైడ్ చేసు కుంటున్న వీడియో ను సోషల్ మీడియా లో పోస్ట్ చేసింది. తన ఫేస్‌బుక్‌లో లైవ్ వీడియో పెట్టీ ఫ్యాన్ కు ఉరి వేసుకుంది. నాచారం పోలీసులు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

## వరదముంపు కష్టాలను తీరుస్తున్న ఎస్ఎన్డీపీ కార్యక్రమం...

**మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్**

హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు : స్ఎన్డీపీ కార్యక్రమం నగరంలో వరదముంపు కష్టాలను తీరుస్తుందని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. శుక్రవారం నాడు మినిస్టర్ రోడ్డులో పికెట్ నాలాపై 20 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించిన బ్రిడ్జిని మంత్రి ప్రారంభించారు. మంత్రి మాట్లాడుతూ ఎన్నో సంవత్స రాలుగా అభివృద్ధికి నోచుకోని నాలాలు. ఆక్రమ నిర్మాణాలు, పూడిక పేరుకుపోయి వరదముంపు కు నాలాల పరిసర కాలనీలు గురవుతున్నాయి. మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ చొరవతో స్ఎన్డీపీ కార్యక్రమం ప్రారంభించాం. ఆక్రమణలు, పూడిక తొలగింపు, నూతన బ్రిడ్జి ల నిర్మాణం వంటి నాలాల పూర్తిస్థాయి అభివృద్ధి పనులు చేపట్టడం జరిగింది. స్ఎన్డీపీ పనులు జరిగిన నాలాల పరిసరాల్లో వరద ముంపు సమస్య కనిపించదని అన్నారు. ప్రజల ఇబ్బందులను గుర్తించి పరిష్కరించడమే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని అన్నారు.



## తల్లీకూతురు ఆత్మహత్య

హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు : రాయదుర్గం పీయస్ పరిదిలోని మణికొండ లో తల్లి, కూతురు ఇద్దరూ ఆత్మహత్యకు పాల్పడ్డారు. ఇంట్లో ఉరివేసుకుని బలవన్మరణానికి తల్లి అలివేణి (40), కూతురు లాస్య (14) పాల్పడ్డారు. ఆత్మహత్య కు గల కారణాలు తెలియాల్సి ఉంది. పోస్ట్ మార్టం నిమిత్తం బాడీలను ఉస్మానియా ఆసుపత్రి కీ తరలించారు.

## పిల్లలతో చెరువులోకి దూకిన అక్కాచెల్లెళ్లు

నిజామాబాద్ - ప్రభాత సూర్యుడు :

నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండలం అశోక్ సాగర్ లో పిల్లలతో సహా ఇద్దరు అక్కా చెల్లెళ్ళ ఆత్మహత్యాయత్నం చేసారు. ఐదుగురు చెరువులో దూకారు. విషయాన్ని గమనించిన స్థానికులు నలుగురిని రక్షించారు. ఐదేళ్ల బాలుడు గల్లంతు అయ్యాడు. గజఈతగాళ్ల సహాయంతో గాలింపు చర్యలు చేపట్టారు.

## రైతుల చెంతకే న్యాయ సేవలు : జిల్లా సీనియర్ సివిల్ జడ్జి డి.ఇందిర

ఆమనగల్లు - ప్రభాతసూర్యుడు:

వ్యవసాయ న్యాయ సలహా కేంద్రాలను గ్రామీణ రైతులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా సీనియర్ సివిల్ జడ్జి డి. ఇందిర అన్నారు. రైతుల చెంతకే న్యాయ సేవలు తీసుకువెళ్లి సమస్యలను సత్వరంగా పరిష్కరించేందుకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో వ్యవసాయ న్యాయ సలహా కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఆమనగల్లు పట్టణంలోని రైతు వేదికలో ఏర్పాటు చేసిన వ్యవసాయ న్యాయ సలహా కేంద్రాన్ని శుక్రవారం జడ్జి సందర్శించారు.

జిల్లా వ్యవసాయ శాఖ అధికారి గీతారెడ్డి, జడ్పీటీసీ అనురాధపత్యానాయక్, ఏడీఏ సుజాత, తహసీల్దార్ జ్యోతి, ఏవో అరుణకుమారిలతో కలిసి రైతుల నుంచి 10 ఫిర్యాదులు స్వీకరించారు.

## కనుమరుగవుతున్న ప్రాచీన కళలను ప్రోత్సహించాలి

**బీసీ సేన రాష్ట్ర అధ్యక్షులు బూరుగుపల్లి కృష్ణ యాదవ్**



మహబూబ్ నగర్ జిల్లా - ప్రభాత సూర్యుడు : జడ్చర్ల మండలం ఆలూర్ గ్రామం లో శ్రీ రామాంజనేయభజన మండలి అధ్యక్షులు పంతులు ఆకుల శ్రీనివాస్ ఆధ్వర్యంలోశ్రీ శ్రీ శ్రీ మద్వి రాట్ పోతులూరి వీర బ్రహ్మేంద్ర స్వామి మూడు రోజులనాటక ప్రదర్శన లో భాగంగా మొదటి రోజునాటక ప్రదర్శన కు జడ్చర్ల మండలం, బూర్గుపల్లి గ్రామ శ్రీ కృష్ణ కళా మండలి సభ్యులు హాజరై బూదేవి పాత్ర దారు ని అభినందించారు, బీసీ సేన రాష్ట్ర అధ్యక్షులు బూరుగుపల్లి కృష్ణ యాదవ్ మాట్లాడుతూ కనుమరుగవుతున్న ప్రాచీన కళలను శ్రమ కోర్చి ప్రదర్శిస్తూ జీవం పోయడం అభినందనీయమని ఆనందం వ్యక్తం చేశారు. గ్రామీణ కళాకారులకు ప్రభుత్వం చేయూతనందించి కళాకారులకు నాటక ప్రదర్శనకు ఆర్థిక సాయం అందిస్తే బాగుంటుందని, ఇట్టి విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకుపోతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీకృష్ణ కళామండలిసభ్యులు,మల్లేష్ యాదవ్,చెన్నయ్య స్వామి, రామస్వామి, మేడిపురి నర్సిములు,కృష్ణయ్య, గొడుగు రాధాకృష్ణ పరమేష్ యాదవ్, చిరు యాదవ్, బాబు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌కు ఓటేస్తే బీఆర్ఎస్ కు వేసినట్లే

రంగారెడ్డి - పభాత సూర్యుడు : రంగారెడ్డి జిల్లా శంషాబాద్ అంబేద్కర్ చౌరస్తా వద్ద బీజేపి వ్యవస్థాపకులు శ్యాం ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి వేడుకల్లో కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషి పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. తరువాత శంషాబాద్ ఆర్టీసీ బస్టాండ్ వద్ద మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో బీజేపి సీనియర్ నేత కొండా విశ్వేశ్వర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఎండల లక్ష్మి నారాయణ తదితరులు పాల్గొన్నారు. కేంద్రమంత్రి మాట్లాడుతూ బీఆర్ఎస్ కేసీఆర్ కుటుంబ పార్టీ. కాంగ్రెస్, బీఅర్ఎస్ నాణానికి రెండు బోరుసుల లాంటివని అన్నారు. కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే బీఆర్ఎస్ కు వేసినట్లే. తెలంగాణలో డబుల్ ఇంజన్ సర్కార్ ఏర్పాటు ఖాయయని అన్నారు. గడిచిన 8 ఏళ్లలో తెలంగాణ రాష్ట్రానికి వివిధ అభివృద్ధి పనుల కోసం కేంద్రం 6.77 లక్షల కోట్లు మంజూరు చేసింది. కేంద్రం మంజూరు చేసిన నిధు లను కేసీఆర్ ప్రభుత్వం ఇతర పథకాలకు దారి మళ్ళిస్తోంది. లిక్కర్ స్కాం కేసులో చట్టం తన పని తాను చేసుకు పోతుంది. అందులో ప్రభుత్వం జోక్యం చేసుకోదు. 9 ఏళ్ల మోడీ పాలనలో దేశవ్యాప్తంగా 50 శాతం రైల్వేలైన్లను ఎలక్ట్రిఫికేషన్ చేసామని అయన అన్నారు.

## కారు దగ్ధం



మేడ్చల్ - ప్రభాత సూర్యుడు : పెట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధి మీనాక్షి కాలనీ రోడ్డు మార్గం మంటల్లో ఒక కారు కాలిపోయింది. అల్వాల్ కు చెందిన యాదగిరి, సుచిత్ర జంక్షన్ లో తనకు తెలిసిన వ్యక్తి నుంచి రూ.1.80 లక్షల కు కారు కొనుగోలు చేసాడు. తరువాత దాన్ని తన కుమారుడు కార్తిక్ కు అప్పగించాడు. కారు డోరు వద్ద పొగలు రావడం తో అప్రమత్తమైన కార్తిక్ రోడ్డు పక్కన నిలిపివేసాడు. ఇంటికి తీసుకెళ్తున్న క్రమంలో కారులోమంటలు చెలరేగాయి. కారు కారు పూర్తిగా దగ్ధం అయింది. ఘటనలో ఎవరికి ఎలాంటి హాని జరగలేదు.

Printed, Published and Owned by CHERUKU UPENDAR, Printed at Akshaya Printers, H/No: 7-83/2, HANUMAN NAGAR COLONY, KUNTLOOR, ABDULLA-PURMET MANDAL, HAYATH NAGAR, PIN:501505, RANGAREDDY DISTRICT/ HYDERBAD CITY, TELANAGANA, EDITOR CHERUKU UPENDAR, PUBLICATION at HAMSA PUBLICATIONS, H/No: 7-83/2, HANUMAN NAGAR COLONY, KUNTLOOR, ABDULLAPURMET MANDAL, HAYATH NAGAR, PIN:501505, RANGAREDDY DISTRICT/ HYDERBAD CITY, TELANAGANA, E-mail: upendrabbk@gmail.com